# పారు బాకీ తీర్మానం

"—శేషయ్యా ?"
"ప్రభూ !"
"బాగా చూశావా ?"—
"బాగానే చూశానండి."
"సప్లిమెంటరీ లిస్టుకూడా ?"
"చిత్తం."
"ఏమిటి చిత్తం ?"
"అదేనండి-అంతేనండి-"
"మనపేరు ఏక్కడా....?"
"ఏమాత్రమీగా అంతేనండి-"
"కళ్ళజోడు పెట్టుకు చూశావా ?"
"చిత్తం."
"మొన్న నేను కొనియిచ్చిన చత్వారపు జోడుతో—?"
"అక్షరాలా."
"రెండు లిస్టులూ—?"
"రెండూనండి."
"భూతద్దం తెప్పించమన్నావా ?"
"అనవసరమండి !"
"ఇహ ఆశలేనట్టే, అయితే ?"
"చిత్తం-బేజారు కాకండి !"
"ఇంకా ఆశ వుంటుందంటావా ?"
".... .... .... ...."
"రెండులిస్టులూ గాక మూడోదికూడా రావచ్చునంటావా ?"
"యెలా అంటానండీ, వెర్రివెధవని !"
"మూడోలిస్టు వచ్చే ఆచారం ఎప్పుడూ లేదంటావా ?"
"నాకు తెలిసినంత మట్టుకు—"
"రాదంటావ్ ?"
"చిత్తం-ఒండె రాయిచేసుకోండి !"
"ఒహవేళ పేపర్లవాళ్లుగానీ పొరబాటు పడి........?"
"అలాంటిది సాధారణంగా జరగదండి."
"అచ్చు కూర్పువాళ్ళు పొరబాటుగా మన పేరుకి బదులు మరొహరిపేరు....?"
"జరగదండి - జరగదండి - అలాంటిది జరగదండి."
"శేషయ్యా ?"

ఛాయ

"ప్రభూ !"
"నన్ను ఎంతగా నిరుత్సాహపరుస్తున్నావ్ !"
"చిత్తం నేనేం చేశానండి మధ్యని : అడలేని భోగముది........"
"శేషయ్యా ?"
"అయ్యా !"
"నా పేళ్ళు దిశాంతాలకి తోంటే వింటూ....?"
"ప్రభూ !"
"నీకు వేళాకోళంగా వుంది కదూ ?"
"ప్రభూ ! అంతకోటం...."
"శేషయ్యా ?"
"హా !"
"నేను అగ్గిరాముడ్నయిపోతున్నాను-"
"శాంతి-శాంతి-శాంతిః..."
"ఏంశాంతం ! అయినా, ఇంకా ఆశచావటంలేదు—"
"హా ప్రభూ !"

"గవర్నరు మన మాట రికమెండు చేయకుండా వుంటాడా అని—?"
"చేసేఉంటాడండి."
"మరి, అంత వార్ఫండు చదివించినా మనకీ యీ మాచకమ్మతనం...."
"ప్రభూ ! ఈ సంవత్సరం కాకపోతే వచ్చే సంవత్సరమేనా—"
"ఎందుకొచ్చిన పారు బాకీలోయి ఇవీ—?"
"చిత్తం ! మొహమాటపు పద్దులు చాలా వుంటాయండి. అందరికీ ఒక్కమాటు....?"
"మనం మూడేళ్ళనుంచి ఎదురుచూస్తున్నాం—?"
"తొందరపడితే హాజీ సాహేబుకు రావు సాహెబే గతి. మరో సంవత్సరం ఓపికపడితే మీరు...."
"శేషయ్యా ?"
"ప్రభూ !"
"మనం తొందరపటటం లేదని గవర్నరుకు ఓ టెలిగ్రాం కొట్టించు—"
"తప్పకుండా కొట్టిస్తానండి-వెర్రి వెధవని !"

* ఆనందవాణి